## బోగి మారేందుకు ప్రయత్నించి వివాహిత మృతి

చర్లపల్లి, మే 25: ప్లాట్‌ఫారం నుంచి బోగిలోకి ఎక్కుతుండగా కాలు జారి రైలు ప్రమాదానికి గురై వివాహిత మరణించిన ఘటన చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో ఆదివారం జరిగింది. పోలీసులు, రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..'రాజమండ్రికి చెందిన మట్టల వెంకటేశ్ తన భార్య శ్వేత (33), ఇద్దరు పిల్లలతో కలిసి లింగంపల్లిలో నివాసముంటున్నాడు. ఆదివారం రాజమండ్రి వెళ్లేందుకు లింగపల్లి నుంచి బయలుదేరిన జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో వారికి కన్ఫర్మ్ అయిన డీ8 బోగిలో కాకుండా డీ 3 లో ఎక్కారు. బోగి మారేందుకు వీలు కాకపోవడంతో చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో తన పిల్లలతో పాటు రైలు దిగిన శ్వేత, డీ8లో పిల్లలను ఎక్కించింది. వెంటనే రైలు కదలడంతో తాను రైలెక్కే ప్రయత్నం చేయగా కాలు జారీ రైలు ప్లాట్‌ఫారం మధ్యలో ఇరుక్కున్నాయి. కాళ్లు ఇరుక్కుపోయి రెండు రౌండ్లు తిరిగి, తల పగిలి, ఎడమ కాలు పాదం తెగి పడి తీవ్రరక్తస్రావమై అక్కడికక్కడే మృతిచెందిందని' తెలిపారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతురాలికి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని అప్పగించారు.

## రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి..

ఘట్ కేసర్, మే 25: రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. ఈ ఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధి యంనంపేట్ సమీపంలో ఆదివారం జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ పరిధి యంనంపేట్ సమీపంలో పట్టాల పక్కన నడుస్తున్న ఒక వ్యక్తి(60)ని గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని.. బట్టతల, తెల్లని గడ్డంతో ఎత్తు 5.6 అడుగులు, నలుపు రంగు కలిగి ఉన్నాడని.. ఆచూకీ తెలిసిన వారు సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ 8712658581, దర్యాప్తు అధికారి 9666280808ని సంప్రదించాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుపుతున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు తెలిపారు.

## వర్క్ ఫ్రమ్ హోం పేరుతో మోసం..

రూ. 8.9 లక్షలు కొల్లగొట్టిన సైబర్ నేరగాళ్లు

నలుగురు అరెస్ట్

సిటీబ్యూరో, మే 25 (నమస్తే తెలంగాణ): వర్క్ ఫ్రమ్ హోం పేరుతో ఓ మహిళను మోసం చేసిన నలుగురు కేటుగాళ్లను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నగరానికి చెందిన మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సైబర్ పోలీసులు దర్యాప్తు చేసి మనోజ్ దివాకర్, నగిరి విజయ్, సనపతి కిశోర్‌బాబు, తిరునగరి సంతోష్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు. వర్క్ ఫ్రమ్ హోం అంటూ టెలిగ్రామ్ యాప్ ద్వారా బాధితురాలిని సంప్రదించిన నేరగాళ్లు తాము ఆకర్ అడ్వాంటేజ్ ప్లస్ మార్కెటింగ్ ఇండియా ప్రై.లిమిటెడ్ అనే కంపెనీ హెచ్‌ఆర్ నుంచి మాట్లాడుతున్నామని చెప్పారు. వారు ఆమెకు ఆన్‌లైన్ హోటల్ బుకింగ్స్‌కు సంబంధించిన ఒక ట్రయల్ టాస్క్ ఇచ్చి ఆ తర్వాత ప్రతీరోజు రూ.17వేల నుంచి రూ.18 వేల వరకు కమిషన్ వస్తుందని చెప్పి నమ్మించారు. ఇందు కోసం పెట్టుబడిగా ఆమె పదివేలు కట్టారు. దీంతో ఆమెకు వెయ్యి రూపాయలతో పాటు మరోసారి రూ.17800, రూ.45,300 రిటర్న్ వచ్చాయి. దీంతో వారి మాటలను నమ్మిన బాధితురాలు గోల్డ్ షూట్ బుకింగ్స్ , యానివర్సరీ స్పెషల్ ఆఫర్స్ పేరుతో వర్క్ చేయాలని చెప్పారు. ఆ తర్వాత సెక్యూరిటీ డిపాజిట్ పేరుతో రూ.7.91లక్షలు పెట్టుబడి పెడితే రూ.15.82 లక్షలు రిలీజ్ చేస్తామని చెప్పారు. ఇది నమ్మిన బాధితురాలు వారు అడిగిన మొత్తం వివిధ అకౌంట్లకు పంపించారు. ఆ తర్వాత సైబర్ నేరగాళ్ల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో సైబర్ పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేయగా నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి నాలుగు మొబైల్స్, ఎనిమిది డెబిట్ కార్డ్స్, బ్యాంకు పాస్‌బుక్కులు, చెక్‌బుక్స్ స్వాధీనం చేసుకున్నారు.

# లాభాలంటారు.. సున్నాలు పెడుతారు

వాట్సాప్ గ్రూప్‌లో నంబర్ యాడ్ చేసి నట్టేటా ముంచుతున్న సైబర్ నేరగాళ్లు

ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌లో రోజు రూ.2 కోట్లకు పైగా దోచేస్తున్న మోసగాళ్లు



సిటీబ్యూరో, మే 25 (నమస్తే తెలంగాణ): వాట్సాప్ మేసేజ్‌లతో పాటు తెలియని గ్రూపుల్లో యాడ్ అవుతున్న కొందరు అక్కడ నడుస్తున్న చర్చలు నిజమని నమ్మి నిండా మునుగుతున్నారు. వాట్సాప్, టెలిగ్రామ్‌లలో గుర్తుతెలియని వ్యక్తులు ఇన్వెస్ట్‌మెంట్, పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరుతో వివిధ గ్రూప్‌లు తయారు చేసి అందులో కొత్తవారిని చేరుస్తున్నారు. అయితే ఆయా గ్రూపుల్లో సగానికి పైగా సైబర్‌ఛీటర్లే ఉంటారు. వీరంతా పెట్టుబడులు, వాటిపై వచ్చే లాభాల గూర్చి చర్చిస్తుంటారు. ఈ గ్రూపుల్లో జరుగుతున్న చర్చలు నిజమని నమ్మి పెట్టుబడులు పెడుతున్న ప్రైవేట్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. మే 21, 22 తేదీల్లో ఇలాంటి కేసులు అనేకం రాచకొండ సైబర్ క్రైం ఠాణాలో నమోదయ్యాయి. మచ్చుకు కొన్నింటిని పరిశీలిస్తే..

- దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగి న్యూ క్యాస్టిల్లో అడ్వర్‌టైజింగ్ ఆన్‌లైన్ అస్సైన్‌మెంట్ గ్రూప్ 020లో చేరాడు. గూగుల్ మ్యాప్స్‌లో రేటింగ్ అంటూ పార్ట్‌టైమ్ ఉద్యోగం కోసం అందులో చేరిన బాధితుడు మొదట రూ.2 వేల పెట్టుబడి పెట్టాడు. అతడు పెట్టిన పెట్టుబడికి 20 శాతం లాభాలంటూ రిటర్న్ ఇచ్చాడు. ఆ తరువాత వీఐపీ గ్రూప్ అంటూ గూగుల్ డిజిటల్ వర్కింగ్ క్రిప్టో కరెన్సీ – బీటీసీలో ఇన్వెస్ట్ చేయాలంటూ నమ్మిస్తూ బాధితుడి వద్ద నుంచి దఫదఫాలుగా రూ. 34.12 లక్షలు కాజేశారు. మోసమని గ్రహించిన బాధితుడు సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
- ఇంజాపూర్‌కు చెందిన ఓ వ్యక్తి యూట్యూబ్‌లో బినోమో పివోట్ ఇన్వెస్టింగ్ యాప్ ప్రకటన చూసి దాన్ని డౌన్‌లోడ్ చేసుకొని ట్రేడింగ్ చేశాడు. కొన్ని రోజుల వరకు తక్కువ పెట్టుబడులు పెట్టడంతో లాభాలు పంపిస్తున్నట్లు సైబర్ ఛీటర్స్ నమ్మించారు. కొన్నాళ్ల తరువాత ఇలా తక్కువ పెట్టుబడితే సంపాదన ఎక్కువ ఉండదని, వీఐపీ, ప్రెస్టేజ్ సభ్యత్వం తీసుకుంటే అందులో డిపాజిట్లపై ఇన్సూరెన్స్ కూడా ఉంటుందంటూ నమ్మించాడు. ఇలా సుమారు నాలుగు సంవత్సరాలలో 434 ట్రాన్సాక్షన్స్‌లతో రూ.2,40,85,778 పెట్టుబడిగా పెట్టగా ఆరుసార్లు రూ.8,24,997 లాభం పొందాడు. రూ. 2,32,60,781 మోసపోవడంతో బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేపట్టారు.
- ఆదిబట్లకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఫోన్ నంబర్‌ను ఎస్‌ఎంఎస్–716 ఇన్వెస్ట్‌మెంట్ అనే పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూప్‌నకు కలిపారు. అందులో 100 మంది సభ్యులుండగా అడ్మిన్ ఫోన్ చేసి అరోరా మ్యాక్స్ యాప్‌ను డౌన్‌లో చేసుకోవాలని సూచించింది. మొదట కొన్ని పెట్టుబడులకు మంచి లాభాలిచ్చారు. నమ్మకం కుదరడంతో తన పెట్టుబడిని బాధితుడు పెంచుతూ వెళ్లాడు. ఇలా రూ. 37.75 లక్షలు పెట్టుబడి పెట్టగా రూ.4.5 లక్షలు బాధితుడికి తిరిగి వచ్చాయి. మిగతా రూ. 33.25 లక్షలు విత్‌డ్రా చేసుకోవడానికి ప్రయత్నిస్తే 20 శాతం బ్రోకరేజి ప్రత్యేకంగా చెల్లించాలని, ఆ మొత్తం చెల్లిస్తేనే మిగతావి విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు ఉంటుందంటూ షరత్ విధించారు. బాధితుడు ఆరోరా మ్యాక్స్ యాప్‌పై ఆరా తీయడంతో అదంతా ఫ్రాడ్ అని తేలడంతో రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.
- రామాంతాపూర్‌కు చెందిన ఒక ఇంజినీర్ ఫోన్ నంబర్‌ను హెచ్‌ఎస్‌బీసీ ఐ–068 గ్లోబల్ ఫైనాన్స్ వాట్సాప్ గ్రూప్‌లో యాడ్ చేశారు. అందులో 90 మంది సభ్యుల వరకు ఉన్నారు. ఆ గ్రూప్‌నకు అడ్మిన్‌గా ఉన్న రియా బన్సాల్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు ఫోన్ చేసి హెచ్‌ఎస్ఎస్‌పీఎంఏ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ట్రేడింగ్ చేస్తే మంచి లాభాలొస్తాయని.. ఐపీఓలు కూడా తక్కువ ధరకు వచ్చేస్తాయంటూ నమ్మించింది. ఒకటి రెండు సార్లు తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టడంతో లాభాలు చూపించిన సైబర్‌నేరగాళ్లు ఇన్ఫోనేటివ్ సొల్యూషన్ లిమిటెడ్‌కు చెందిన 50200 షేర్స్ అలాట్ చేశారని వాటి ధర రూ. 51.27 లక్షలు కాగా డిస్కౌంట్‌లో రూ.26 లక్షలకే వస్తాయంటూ నమ్మించారు. దీంతో బాధితుడు ఆ డబ్బును చెల్లించాడు. తరువాత స్క్రీన్‌పై కన్పిస్తున్న డబ్బులను విత్‌డ్రా చేసుకునేందుకు వీలు కాకపోతే నిర్వాహకులకు ఫోన్ చేశారు. రూ.3లక్షలు చెల్లిస్తే విత్‌డ్రాకు అప్షన్ ఇస్తామని నమ్మించారు. దీనిపై అనుమానం వచ్చిన బాధితుడు తెలిసిన వారితో ఈ విషయం చర్చించడంతో అదంతా మోసమని తెలిపారు. దీంతో రాచకొండ సైబర్‌క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఇందులో రూ. 21,500 లాభం చూపించి రూ. 25.80 లక్షలు సైబర్‌నేరగాళ్లు కాజేశారు.

## ఇష్టా వారసత్వాన్ని కొనసాగించాలి..



హిమాయత్‌నగర్‌లో ఇష్టా జెండాను ఆవిష్కరిస్తున్న ప్రతాప్‌రెడ్డి

హిమాయత్ నగర్, మే 25: ప్రగతిశీల కళాకారులు తమ సృజనాత్మకమైన కళారూపాలతో ప్రజలను చైతన్యపరిచి, ఇష్టా వారసత్వాన్ని కొనసాగించాలని ఇష్టా జాతీయ ఉపాధ్యక్షుడు కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి, తెలంగాణ ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ పిలుపునిచ్చారు. ఇష్టా 83వ ఆవిర్భావ వేడుకలను ఆదివారం ఎస్.ఎన్.రెడ్డి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య, లౌకిక వాద పరిరక్షణ కోసం విభిన్న భాషలకు చెందిన రచయితలు, కవులు, కళాకారులు అభ్యుదయ భావాలతో ఇష్టాను స్థాపించారని గుర్తు చేశారు. అన్యాయాలకు వ్యతిరేకంగా స్వరం పెంచడం లక్ష్యంగా పెట్టుకుని అణగారిన వర్గాల వాణిని వినిపించేందుకు ఇష్టా పని చేస్తుందన్నారు. దేశంలో సాహిత్యం, చరిత్ర, సినిమా, సంగీతం, సంస్కృతి, రాజకీయాలలో ఇష్టా కీలకపాత్ర పోషిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా నాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.లక్ష్మి నారాయణ, నేతలు కె.ఉప్పలయ్య, డి.వేణుగోపాల్‌చారి, మురళి కృష్ణ, కాంపల్లి కల్యాణ్, అనిల్ కుమార్, రాము, శేఖర్, విజయ్ కుమార్, భాస్కర్, మహేష్, పరుశురాం, రమేశ్ పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో 75 మందికి జైలు



సిటీబ్యూరో, మే 25(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వారం రోజుల వ్యవధిలో 75 మంది మందుబాబులను జైలుకు పంపినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మే 17 నుంచి 23 వరకు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 917 కేసులు నమోదయ్యాయని, ఇందులో 779 మంది ద్విచక్ర వాహనదారులే ఉన్నారని పేర్కొన్నారు. బీఏసీ కౌంట్ 200కు పైగా వచ్చిన వారిలో 38 మంది ఉన్నారని, ఇద్దరు మహిళలు మద్యం సేవించి వాహనం నడుపుతుంటే కేసు పెట్టామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రమాదాల నివారణే లక్ష్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పనిచేస్తున్నారని ట్రాఫిక్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

### సైబరాబాద్‌లో 252 మంది..

మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న 252 మందిని సైబరాబాద్ పోలీసులు శనివారం రాత్రి పట్టుకున్నారు. వీరిలో 199 మంది ద్విచక్ర వాహనదారులే ఉండగా.. 10 మంది త్రి చక్ర.. 43 మంది నాలుగు చక్రాల వాహనదారులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా బ్రీత్ ఎనలైజర్ పరీక్షల్లో 35ఎంజీ/100ఎంఎల్ నుంచి 200ఎంజీ/100ఎంఎల్ మధ్య 228 మంది, 200ఎంజీ/100ఎంఎల్ నుంచి 300ఎంజీ/100ఎంఎల్ మధ్య 18 మంది, 301ఎంజీ/100ఎంఎల్ నుంచి 500ఎంజీ/100ఎంఎల్ మధ్య 6 మందికి బీఏసీ రేంజ్ ఉన్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.



మహాసభ వేదికపై నుంచి అభివాదం చేస్తున్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీపీఐ నేతలు

## ఎర్రకోటపై జెండా ఎగురవేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కాప్రా, మే 25:ఎర్రకోటపై జెండా ఎగురవేయడమే లక్ష్యంగా వామపక్షపార్టీలన్నీ ఏకమై ముందుకు సాగాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు పిలుపు ఇచ్చారు. ఈసీఐఎల్ సమీపంలోని బంజారా ఫంక్షన్‌హాలులో సీపీఐ సహాయ కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సీపీఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 4వ మహాసభకు కూనంనేని ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. వందేండ్ల కాలంగా కార్మిక, కర్షక, నిరుపేదల పక్షాన పోరాడుతన్న ఘనత కమ్యూనిస్టులకే మాత్రమే దక్కిందన్నారు. కార్పొరేట్ శక్తులకు దాసోహమై ఇతర వర్గాలను అణచివేసేలా పాలన కొనసాగిస్తున్న బీజేపీని అంతం చేయాల్సిందేనన్నారు. మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేసే హక్కు ప్రభుత్వానికి ఎక్కడిదని ప్రశ్నించారు. చర్చలకు సిద్ధమని వారు ప్రకటిస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశంలోని వామపక్ష, లౌకికశక్తులు ఏకం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులకు దక్కేలా సీపీఐ శ్రేణులు పోరాడాలన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ అన్నివర్గాలను సమీకృతం చేస్తూ ముందుకు వెళ్లే సత్తా సీపీఐకి మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వీ.ఎస్.బోస్, ఏఐటీయుసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, సీపీఐ నేతలు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుసేని

అబిడ్స్, మే 25 : అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఆదివారం టీఎన్‌జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు.టీఎన్‌జీవోస్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి కార్యక్రమానికి టీఎన్‌జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ హుస్సేనీ ముజీబ్ ముఖ్య అతిథిగా, తెలంగాణ అవుట్ సోర్సింగ్ ఉద్యోగ అధ్యక్షుడు జగన్నాథం ప్రవీణ్ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ హుస్సేనీ ముజీబ్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు భయపడాల్సిన అవసరం లేదని.. వారి ఉద్యోగ భద్రతపై ఇప్పటికే ఉద్యోగుల సంఘం త్రీ మెన్ కమిటీ ఛైర్మన్ నవీన్ మిట్టల్‌ను కలిసి రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించవద్దని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మోతె శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు మధుకర్, సమీయుద్దీన్, నరేష్, నాగరాజు, నగేశ్, జగన్, అన్వర్, ఇంద్రారెడ్డి, లక్ష్మణ్, రవీందర్, అహ్మద్ పాల్గొన్నారు.

## వాహనంపై వెళ్తుండగా విద్యుత్ వైరు తెగి పడి..

చికిత్స పొందుతూ మహిళ మృతి

కీసర, మే 25: విద్యుత్ వైరు తెగి పడి తీవ్ర గాయాల పాలైన ఓ మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కీసర సీఐ శ్రీనివాస్ కథనం ప్రకారం.. నాగారం మున్సిపాలిటీ పరిధి బాపురెడ్డి కాలనీలో నివాసముండే సురేశ్ (33), తన భార్య మౌనిక (30), కుమారుడు శ్రేయాంత్(3)తో కలిసి శనివారం ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. వీరాంజనేయ స్వామి ఆలయం వద్దకు రాగానే ఈదురు గాలులుకు విద్యుత్ తీగ పడి ద్విచక్ర వాహనంపై వెళుతున్న వారిపై పడింది. ఈ ప్రమాదంలో సురేశ్‌తో పాటు మౌనిక తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని స్థానిక వైద్యశాలలో చేర్పించగా చికిత్స పొందుతూ మౌనిక ఆదివారం మృతి చెందినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు కీసర పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నిర్లక్ష్యంగా కారు నడిపి..

పీర్జాదిగూడ, మే 25: అజాగ్రత్త డ్రైవింగ్ ఓ బాలుడి మృతికి కారణమైంది. ఈ ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. పర్వతాపూర్ భూలక్ష్మినగర్ కాలనీలో నివసించే చౌహన్ రాజ్‌కుమార్‌కు విజయరాజ్ (18 నెలలు) కుమారుడు ఉన్నాడు. శనివారం రాత్రి విజయరాజ్ ఇంటి బయట ఆడుకుంటుండగా పక్కనే నివాసముండే శ్రీనాథ్ కారు నిర్లక్ష్యంగా నడుపుతూ బాలుడి తల పైనుంచి పోనిచ్చాడు. దీంతో విజయరాజ్ తీవ్ర గాయాల పాలు కాగా కుటుంబ సభ్యులు ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే బాలుడు మృతి చెందినట్లు ప్రకటించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆదివారం శ్రీనాథ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## కూరగాయలు తెచ్చేందుకు వెళ్లి..

కందుకూరు, మే 25: కూరగాయలు తీసుకు వస్తానని వెళ్లిన ఓ యువకుడిని లారీ ఢీకొట్టగా మృతి చెందాడు. ఈ హృదయ విదారకర ఘటన కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం మేరకు బేగంపేట గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం గాజులబుర్జుతండాకు చెందిన రమావత్ దేవ్ సింగ్ (24) కూరగాయలు తీసుకు వస్తానని ద్విచక్ర వాహనం తీసుకొని బయలు దేరాడు. బేగంపేట గ్రామ సమీపంలోని ఆంజనేయ స్వామి గుడి వద్దకు రాగానే అతి వేగంగా వచ్చిన లారీ దేవ్ సింగ్‌ను ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాల పాలు కాగా.. మహేశ్వరానికి తీసుకు వెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సీతారాం తెలిపారు.

## 261 వాహనాల వేలానికి సన్నాహాలు

- అభ్యంతరాలుంటే ఆరు నెలల్లో దరఖాస్తు చేయాలి

- రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, మే 25(నమస్తే తెలంగాణ): రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కారణాలతో స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలలో ఎవరు క్లైయిమ్ చేయని వాటిని బహిరంగ వేలంలో విక్రయించేందు సన్నాహాలు చేస్తున్నట్లు కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. ఈ 261 ద్విచక్రవాహనాలు అంబర్‌పేట్‌లోని కార్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ వేలంపై అభ్యంతరాలు ఉన్నవారు ఆరు నెలలలోపు సంబంధిత వాహనం ధ్రువపత్రాలు, హైపోతికేషన్‌తో రాచకొండ కార్ హెడ్ క్వార్టర్ డీసీపీకి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయా వాహనాలకు సంబంధించిన వివరాలు రాచకొండ పోలీస్ వెబ్ సైట్ రాచకొండ పోలీస్.తెలంగాణ.జీవోవి.ఇన్(అదర్ సర్వీసెస్–అబాండెడ్ వెహికల్ లిస్ట్ –2025) ( (www.rachakonda police.telangana.gov.in) (other service – abndoned vechile list–2025)లో అందుబాటులో ఉన్నాయని సూచించారు. డీసీపీతో ముందస్తు అనుమతి కోరి ఈ వాహనాలను తనిఖీ చేసుకోవచ్చని సూచించారు.

## అనుమానంతో భార్యపై హత్యాయత్నం..


బంజారాహిల్స్, మే 25: భార్యపై అనుమానం పెంచుకున్న భర్త ఆమెను నరికి చంపేందుకు యత్నించాడు. తూర్పు గోదావరి జిల్లా అగ్రహారానికి చెందిన అప్పలరాజు (51) సినీ ఇండస్ట్రీకి చెందిన ఓ సంస్థలో డ్రైవర్‌గా పనిచేస్తూ ఫిలింనగర్‌లోని జ్ఞానీ జైల్‌సింగ్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. అతడికి భార్య వెంకటరమణమ్మ(40)తో పాటు ఇద్దరు పిల్లలున్నారు. భార్య కూడా షూటింగ్‌లకు వెళ్తుంటుంది. కాగా తన భార్య మరొకరితో స్నేహంగా ఉంటుందన్న అనుమానం పెంచుకున్న అప్పలరాజు తరచూ ఆమెతో గొడవపడేవాడు. ఈ క్రమంలో ఆమెను ఎలాగైనా అంతం చేయాలనే లక్ష్యంతో 15 రోజుల క్రితం సొంతూరుకు వెళ్లి కొబ్బరిబోండాలు కొట్టే కత్తిని తీసుకొచ్చాడు. శనివారం రాత్రి భార్యతో ఇదే విషయంలో గొడవ పడ్డాడు. ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం గొడవ పెద్దవగానే కత్తితో నరికేందుకు ప్రయత్నించడంతో అప్రమత్తమైన వెంకటరమణమ్మ చేతి అడ్డం పెట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో మరోసారి దాడికి యత్నించడంతో ఇంట్లోంచి బయటకు పరుగులు పెట్టింది. ఆమెను చంపేందుకు ప్రయత్నిస్తున్న అప్పలరాజును స్థానికులు అడ్డుకున్నారు. ఈ మేరకు బాధితురాలు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## నగలు కొని.. ఫోన్ పే చేసినట్లు చూపి

నగల వ్యాపారిని బురిడీ కొట్టించిన మహిళ

వెంగళరావునగర్, మే 25: బంగారం కొనేందుకు పిల్లాడితో నగల షాపుకు వచ్చిన ఓ మహిళ కొనుగోలు అనంతరం ఫోన్ పే చేసినట్టుగా తప్పుడు మేసేజ్ చూపించి ఉడాయించిన ఘటన ఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం..అమీర్‌పేట్‌లోని సురేందర్ సింగ్ అనే వ్యాపారి మయూరి జ్యూవెల్లరీ నిర్వహిస్తున్నాడు. శనివారం ఓ మహిళ పిల్లాడితో కలిసి నగలు కొనేందుకు వచ్చింది. ఈ సందర్భంగా 2.95 గ్రాముల బ్రాస్‌లెట్‌ను కొనుగోలు చేసింది.దీని ఖరీదు రూ.33 వేల మూడు వందలు కాగా ఈ మొత్తాన్ని ఫోన్ పే ద్వారా చెల్లిస్తానని చెప్పి నగదు పంపిన తర్వాత వచ్చిన మెసేజ్‌ను షాపు యజమానికి చూపించి వెళ్లిపోయింది. కొద్ది సేపటి తరువాత షాపు యజమాని తన ఫోన్లో బ్యాలెన్స్ చెక్ చేయడంతో కనిపించలేదు. దీంతో మోసపోయానని గ్రహించి ఎస్.ఆర్.నగర్ పోలీస్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## లారీ ఢీకొని కానిస్టేబుల్ మృతి



శంషాబాద్ రూరల్, మే 25: హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారిలో ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా లారీ ఢీకొని కానిస్టేబుల్ మృతి చెందగా మరో ఇద్దరు కానిస్టేబుళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం అర్ధరాత్రి శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి వివరాల ప్రకారం హైదరాబాద్– బెంగళూరు జాతీయ రహదారిలో శంషాబాద్ మండలం పెద్దషాపూర్ వద్ద ఎంహెచ్ 04జేయూ 8209 నంబర్ గల లారీ అదుపు తప్పి రోడ్డు కిందకు వెళ్లిందని 100 డయల్‌కు కాల్ రావడంతో పెట్రోల్ మొబైల్ 1 సిబ్బంది డి.విజయ్‌కుమార్(హెచ్‌సీ–3653), డి.చెన్నయ్య(హెచ్‌సీ–1180) స్పందించి వెంటనే అక్కడికి చేరుకున్నారు. అదే సమయంలో హైవే ట్రాఫిక్ మొబైల్ సిబ్బంది యాదయ్య(ఏఆర్‌హెచ్‌సీ–1040), డ్రైవర్ శ్రీనివాస్(హెచ్‌జీ–1969) సైతం వచ్చారు. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ఈ ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు యత్నిస్తుండగా రాత్రి 10.45 గంటల సమయంలో షాద్‌నగర్ నుంచి శంషాబాద్ వైపు కేఏ 56 6430 నంబర్‌గల లారీని డ్రైవర్ అతి వేగంగా అజాగ్రతగా నడిపి పోలీస్ సిబ్బందిపై దూసుకు వచ్చి ముగ్గురిని ఢీకొట్టింది. శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ డి. విజయ్ కుమార్(హెచ్‌సీ– 3653) అక్కడిక్కడే మృతి చెందగా.. మిగతావారు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న శంషాబాద్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం మదాపూర్‌లోని యశోద దవాఖానకు తరలించారు. మృతి చెందిన కానిస్టేబుల్‌ను ఉస్మానియాకు తరలించారు. లారీ డ్రైవర్ రమేశ్ కుంబ్లేను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించినట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే విధి నిర్వహణలో మృతి చెందిన విజయ్‌కుమార్(40) అంత్యక్రియలు అతడి స్వగ్రామం షాబాద్ మండలంలోని కుర్వగూడలో అధికార లాంఛనాలతో పూర్తి చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**BUSINESS OFFER**

★Wanted Investor for Gents Hair Cutting Saloon Business at Hyderabad. Good Returns. Contact: 7075526841, 7075519740. NT-342951

**GOLD FINANCE**

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325317

**OLD AGE HOME**

★వృద్ధులు, NRI's లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్నవారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ X రోడ్. మీన్స్ హోమ్స్, భో, వ. 7981467036, 9391039990, 6281125552. NT-336499

**TOURS & TRAVELS**

★మహాదేవ టూర్స్: అమరనాథ్ + నవదేవి యాత్ర 28 జూన్, ఖామాఖ్య 6 జూన్, కర్ణాటక 21 జూన్, Ac రైలు, వాహనము, రూములు, భోజనములతో @ 9676637578. NT-325311

**PLOT FOR SALE**

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీ నగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-336360

★రియల్ ఎస్టేట్ చరిత్రలో మొదటిసారి నెలకు 2% పేమెంట్ చెల్లించడం ద్వారా DTCP & RERA approved విల్లా ప్లాట్లను సొంతం చేసుకోండి... 6304274859. NT-325315

**PLOT FOR SALE**

★Pay 50% Registration, EMI 2,500/- Monthly DTCP Layout Shadnagar 5,500/- per Sq.yd. Yadagirigutta, Shankarpally, Sangareddy, Choutuppal, Near Gajwel 4,000/- per Sq.yd. 8978181683. NT-330891

★3 వేల నుండి 16 వేల వరకు గజం, HMDA & RERA అప్రూవ్డ్ & GP Plots (LRS) కలవు. వరంగల్ హైవే, విజయవాడ సాగర్ హైవేలలో ఓపెన్ ప్లాట్లు 70% లోన్ & EMI తో కలవు. ఫోన్: 8109994456. NT-325330

**HMDA PLOTS**

★Foxconn Estates @ ఎలిమినేడు కొంగర కలాన్ దగ్గర Rs. 13,500/- Sq.Yd., ORR Exit No.10 బండరావిరాల, Rs. 22,000/- Sq.Yd., ఆ॥డె॥ స్పాట్ రిజి॥. ఫోన్: 8464919899. NT-343034

**FLAT FOR SALE**

★Jodimetal Narapally Ultra Affordable 2BHK Flat 846 Sft. for 28 Lakhs only. 2 Flats Left Ready to occupy, Including Amenities. Ph: 9381207529. NT-2155

**HOUSE FOR SALE**

★రూ. 47,00,000/-లకే ఇండిపెండెంట్ హౌస్ HMDA, RERA, విజయవాడ హైవే & సాగర్ హైవే, ఇబ్రహీంపట్నం ఫ్యూచర్ సిటీ, బ్యాంక్ లోన్. Ph: 6303493745. NT-325253

★Villas for Sale: Tukkuguda Main Road, Ready to occupy. 4BHK, Home Theatre, 250 Sq.yds., 3718 Sft. Rs. 9,999/- per sft. (S.Pool, Club House, Car Charging Station, Badmintion Court: 9182757179. NT-342956

**WANTED**

★Urgent Requirement for Telecallers (F) - 20 No's for Degree College, Location: Dilsukhnagar, Hyd., Sal: 10,000 - 15,000, Qual: Any Degree. Ph: 7416531219, 9908498143. NT-325254

**CHANGE OF NAME**

★I, B.RAJANI, R/o. 8-2-293/82/a/10-9, Gayathri Hills, Jubilee Hills, Shaikpet, Hyderabad-500 033, have Changed My Minor Daughter's Name from RUCHITH MUNESWAR NAYAK to RUCHIT REYANSH for all purposes. NT-14276

★I, KC LAKSHMI BAI, W/o. Kotta Chakradhar Rao, R/o. Villa No. 372, Ashoka Ala Maison, Dulapally Road, Kompally, Medchal-Malkajgiri, Telangana-500 100. Changed My Name as KOTTA LAKSHMI BAI for all purposes. NT-343046

**LOST**

★I, NYGAPULLA VENKATESHWAR RAO, S/o. N.K. Durga Rao, R/o. Plot No. 47, Ayyappa Colony, Near Maruthi Nagar Water Tank, Dammaiguda, Nagaram, Medchal-Malkajgiri District-83, Telangana. I have Lost My Original Ceritificates of SSC Memo, Intermediate Memo, Bachelor of Commerce & MBA Memos while travelling. If found, please Cont: 6309123749. NT-343063

★I, MONAL DAYAL, W/o. Anjul Dayal, R/o. Flat No. 1405, Tower-5, NCC Urban One, Narsingi, Gandipet, Hyderabad, T.G. I have Lost My Passport No. K0654323, while travelling from Manikonda to Narsingi Circle on 19/05/2025. If anybody found, please Cont: 9490233464. NT-Jella

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205